కర్నూలు | నంద్యాల
వార్త
5 నవంబర్ , 2023 ఆదివారం పేజీలు 4

# శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.8.13లక్షల ఆదాయం



**బేతంచెర్ల,నవంబర్4, ప్రభాతవార్త:**
ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.8,13,775ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామ చంద్రుడులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి,శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలన్ని జనసందోహంగా మారాయి. భక్తులు కేశఖండన, గండదీపాలు, ఇతర మొక్కులతోపాటు స్వామివారి దర్శనం,సేవ టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాలు, లీజులు,వసతి గృహాల అద్దెలు,విరాళాలతో ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు. లోకకళ్యాణార్థం ఈనెల 7వ తేది నుండి 9వ తేది వరకు దేవస్థానం నందు వరుణయాగం నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ యాగం కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొనాలని వారు కోరారు.

## అనుమానంతోనే హత్య : డిఎస్పీ

- గొర్విమానుపల్లెలో భార్యను హతమార్చిన కేసులో భర్త అరెస్ట్
- పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కొలిమిగుండ్ల, నవంబరు 4, ప్రభాతవార్త**
వివాహం జరిగి 8సంవత్సరాలు గడుస్తున్నా భార్యకు పిల్లలు కలగక పోవడం, భార్య మరొకరితో వివాహేతర సంభంధం కొనసాగిస్తుందేమో అన్న అనుమానం కారణంగానే కొలిమిగుండ్ల మండలం గొర్విమానుపల్లె గ్రామంలో భార్యను భర్త హత్య చేసిన సంఘటన చోటు చేసుకుందని ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకట్రామయ్య మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 1వ తేదీన మండలంలోని గొర్విమానుపల్లె గ్రామానికి చెందిన నారాబోయిన ధనలక్ష్మి(25) హత్యకు సంభంధించి, మృతురాలి భర్త నాగరాజును శనివారం పోలీసులు అరెస్ట్ చేసి డిఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో కోవెలకుంట్ల సిఐ రామానుజులు, కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ముద్దాయి హత్యకు ఉపయోగించిన కర్రను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వెల్లడించారు. కేసును త్వరితగతిన చేధించిన కోవెలకుంట్ల సిఐ రామానుజులు, కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డిలను జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, డిఎస్పీ వెంకటరామయ్య ప్రత్యేకంగా అభినందించారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.



# ఉల్లి గిల్లుడు..!

- ధర పరుగో పరుగు..
- సామాన్యుల కంట నీరు తెప్పిస్తున్న ఉల్లి..
- రైతు బజారులో కిలో రూ.70..
- బహిరంగ మార్కెట్లో రూ.80..
- దిగుబడులు తగ్గటమే కారణమా..





"ఉల్లిగడ్డలు తరిగే సమయంలో కంటి వెంట నీరు వస్తోంది.. అది ఉల్లి ప్రభావం.. దాని నైజం కూడా.. అంతేకాక ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు.. ఇప్పుడు ఉల్లి తెప్పించే కన్నీరేమోగానీ, దాని కొనుగోలు ధర కన్నీళ్లు తెప్పిస్తోంది..ఉల్లి లొల్లిగా మారి ఇంకెన్నాళ్లుంటుందో తెలియదు కానీ ఇప్పటికీ దాని ధర మాత్రం సామాన్యుల కంటతడి తెప్పిస్తోంది.. వానా కాలంలో ఉల్లిపాయల ధర తగ్గాలి.. కానీ మార్కెట్లో రోజు రోజుకీ ఉల్లి ధరకు రెక్కలు వస్తున్నాయి.. పెరుగుతున్న ఉల్లి ధరతో సగటు వినియోగదారుడు బెంబేలెత్తుతున్నాడు.. అమాంతంగా పెరిగిన ధరతో సామాన్యులు ఉల్లిపాయ కొనలేని పరిస్థితి ఏర్పడుతోంది"..

• వివరాలు 2లో

**కోసిగి, నవంబరు 4, ప్రభాతవార్త :**
ఉల్లి ధరలకు రెక్కలు వస్తున్నాయి.. మరోవైపు ఉల్లిధరలు మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారంతో వ్యాపారులు నల్లబజారుకు పెద్ద ఎత్తున ఉల్లిపాయలు తరలించి నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.. ఇటీవల వరకు కిలో ఉల్లిపాయలు రూ.20 నుంచి రూ.25 వరకు ధరకు విక్రయించేవారు.. కాగా అది కాస్తా అమాంతంగా పైకెగిరి గిల్లుడు వ్యవహారంగా మారినట్లు తెలిసింది..ఇకపోతే రైతుబజార్లో పాతవి ఉల్లిగడ్డలు రూ.70 నుంచి రూ.80 కాగా, మధ్యస్థంగా ఉన్న ఉల్లిగడ్డలు రూ.50 నుంచి రూ.55 వరకు కొత్తవి సుమారుగా రూ.60 నుంచి రూ.70 వరకు పలుకుతున్నాయి..అదే బహిరంగ మార్కెట్లో మాత్రం ఉల్లి రూ.80 నుంచి రూ.90 వరకు ధర పలుకుతోంది.. ఉల్లి ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటడంతో ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు తెలుపుతున్నాయి.. ఉల్లిపాయలు నిత్యవసర వస్తువులాంటిది..

## మార్కెట్‌యార్డు నుంచి ఇతర జిల్లాలకు ఉల్లి సరఫరా

**కర్నూలు అర్బన్, నవంబరు 4, ప్రభాతవార్త:**
రోజు రోజుకు పెరుగుతున్న ఉల్లిధరలను దృష్టిలో ఉంచుకొని కర్నూలు నుంచి ఇతర జిల్లాలకు రోజుకు 10 టన్నుల ఉల్లిని సరఫరా చేయాల్సిందిగా ప్రభుత్వం అదేశించింది. కర్నూలు వ్యవసాయ మారె క్ట్ కమిటి నందు ఇనాం పద్దతితో టెండర్ నందు మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొని 215 బస్తాల ఉల్లిని కొనుగోలు చేశారు. క్వింటా 3149లు ప్రకారం కొనుగోలు చేసి గుంటూరు, తెనాలి రైతు బజారులకు లాభం నష్టం లేని పద్దతిపై ప్రభుత్వ అదేశానుసారం అమ్ముడానికి సరఫరా చేయడం జరిగిందని అదేవిధంగా వేరె జిల్లాలకు కూడ రోజుకు 10 టన్నుల ప్రకారం కర్నూలు మార్కెట్‌యార్డుకు రాబోయే ఉల్లిని కోనుగోలు చేసి పంపడం జరుగుతుందని మార్కెట్‌యార్డు సెక్రెటరీ తెలిపారు.




## ప్రతి గడపలో సంక్షేమం : ఎమ్మెల్యే కాటసాని

- ప్రజల వద్దకే పాలన అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే
- ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే కాటసాని

**గడివేముల, నవంబర్04, ప్రభాతవార్త;**
అర్హత ప్రామాణికంగా తీసుకుని కుల, మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారంనాడు మండలంలోని కరిమద్దెల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకునేందుకే గడపగడపకు వచ్చామని, ఇలాంటి కార్యక్రమం ఇంతవరకు ఏ ముఖ్య మంత్రి చేపట్టలేదన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ గడపగడపలో ప్రజలు తమదృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర సీఎం సమ ప్రాధాన్యమిస్తున్నారని, ఎన్నికల హామీల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, మండల వైసీపీ కన్వీనర్ శివరామిరెడ్డి, నంద్యాల జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు శిరుపా శ్రీనివాసరెడ్డి, గడిగరేవుల సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ కరిమద్దెల పుల్లయ్య, డాలుస్వామి, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, బండపల్లి రమేష్, మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అంతర్‌జిల్లా మోటార్ సైకిళ్ళ దొంగ అరెస్టు..!

- 10 మోటార్ సైకిళ్లు స్వాధీనం : జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**నంద్యాల, క్రైం, నవంబరు 4, ప్రభాతవార్తః**
పలు జిల్లాల్లో మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడిన షేక్ దస్తగిరి తండ్రి మహాబూబ్ బాష తాళ్ళమపురం గ్రామం పొద్దుటూరు మండలం కడప జిల్లా ఆళ్లగడ్డ టౌన్ వెలుపల గల పివిఎస్‌ఆర్ గోడౌన్ దగ్గర అరెస్టు చేసి అతన్ని నుండి 10 మోటార్ సైకిళ్లు సా ్వధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో ఆళ్లగడ్డ డిఎసీ ్ప వెంకటరామయ్య, సిఐ రమేష్‌బాబు ఎస్ఐలతో కలిసి నిందితుల యొక్క వివరాలు విలేఖరుల సమావేశంలో వెల ్లడించారు. సెప్టెంబరు 15న ఆళ్లగడ్డ టౌన్ బస్టాండ్ ఎదురుగా అపోలో మెడికల్ స్టోర్ ముందర ఫిర్యాదు మూల సర్థాజ్ నవాజ్ అనే వ్యక్తి పల్సర్ 150 మోటార్ సైకిల్‌ను పార్కింగ్ చేయగా గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆళ్లగడ్డ డిఎస్పీ పర్యవేక్షణలో రాబడిన సమాచారం మేరకు ఆళ్లగడ్డ వెలుపలో గల పివిఎస్‌ఆర్ గోడౌన్ వద్ద సిఐ రమేష్‌బాబు అద్వర్యంలో కెపివి వెంకటరెడ్డి ఎస్ఐ సిబ్బందితో కలిసి షేక్ దస్తగిరిన అరెస్టు చేశారని తెలిపారు. నిందితుడు కోవెలకుంట్ల, జమ్ములమడుగు, ప్రొద్దుటూరు, కడప పలు ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ దొంగతనాలకు పల్పడినట్లు పోలీస్‌స్టేషన్లలో కేసు నమోదు అయినట్లు ఎస్పీ తెలిపారు. గతంలో నిందితుడు పలు నేరాల్లో పాల్గొన్నట్లు తెలిసింది. ఈక్రమంలో ఎస్ఐ వెంకటరెడ్డి, కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు, నాగరాజు, బాలనాయక్, మద్దిలేటి, లక్ష్మీనారాయణ, హోంగార్డు ప్రసాద్‌లను ఎస్పీ అభినందించారు. పట్టణంలో బైక్‌లను పార్కింగ్‌చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని బైక్ దొంగలు అధికంగా ఉన్నటు ్ల తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లే కన్నీరేడుతుందో..!

- చిన్న,సన్నకారు రైతులు వలసబాట..
- గంజహాళ్ళి గ్రామం నుంచి ఒకే రోజు 30 బోలోరో వాహనాల్లో వలసబాట..



**గోనెగండ్ల నవంబరు 4 ప్రభాతవార్త**
గోనెగండ్ల మండలం నుంచి వలసలు రోజు రోజుకు పెరుగు తున్నాయి. శనివారం ఒక్క రోజే గంజహాళ్లి గ్రామం నుంచి 30 బోలోరో వాహనా లలో వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు రైతులు వలస బాట పట్టారు. గంజహళ్లి గ్రామం నుంచి వెళ్లిన కూలీలు అందరు సంగారెడ్డి జిల్లా జోగిపేట మండలం ముసలపూర్ గ్రామంకు వెళ్లారు. అక్కడ పత్తి పొలాలలో పత్తిని తీసేందుకు కూలీ కుదుర్చుకున్నారు. కేజి పత్తికి రూ.10నుంచి 11 ఇస్తారు. దీంతో గ్రామాల్లోని వీదులు నిర్మానుష ంగా కనిపిస్తున్నాయి. ప్రతి రోజు గోనెగండ్ల నుంచి రాత్రి 40 నుంచి 50 కుటుంబాలు గుంటూరు, హైదరాబాదు, రాజంపేట, తదితర ప్రాంతాలకు కడుపు చేత పట్టు కొని వలసలు వెలుతున్నారు. గత శనివారం రాత్రి దాదాపు 50 కుటుంబాలు గుంటూరు పత్తి పొలంలో కూలీపనులకు బయలుదేరారు. స్థానికంగా పొలం పనులు లేక పోవడం కారణంగా వలసలు పోతున్నట్లు కూలీలు తెలుపుతున్నారు. గుంటూరు, తెలంగాణా ప్రాంతాల్లో పత్తి పొలాల్లో పనులు ఉన్నాయని అక్కడ జనవరి వరకు పనులు చేసుకొని స్వంత గ్రామానికి వస్తామని కూలీలు అంటున్నారు .హెచ్ కైరవాడి, గోనెగండ్ల, కులుమాల, అగ్రహరం, బైలుప్పల, పెద్దమర్రివీడు, చిన్నమర్రివీడు, గంజహాళ్ళి, గ్రామం నుంచి ఇప్పటి వరకు దాదాపు 1000 కుటుంబాలు వలస పోయినట్లు గ్రామస్థులు తెలుతున్నారు.

**12 ఎకరాల రైతును వలస పోతున్నానుః లక్ష్మన్న రైతు గంజహళ్లి.**
నాకు 12 ఎకరాల పొలం ఉంది. అప్పుచేసి అందులో వేరుశనగ, పత్తి, మిరప సాగు చేశాను. వర్షాలు లేక పంట మొత్తం ఎండిపోయింది. చేసిన అప్పులు ఎలా కట్టాలి అని ఆలోచించి చేసేది లేక గ్రామాల్లో పనులు లేక తెలంగాణ సంగారెడ్డి జిల్లాకు వలస పోతున్నాము. నాలు గురు పిల్లలతో చలికి పత్తి పొలాల్లో పనులు చేసేందకు పోతుంటే కన్నీరు వస్తుంది. మళ్లి వర్షాలు కురసే వరకు గ్రామానికి రాము.

## రైలు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి పరిహారం చెల్లింపు..

- ఎంఎల్‌ఎ చేతుల మీదుగా రూ.20లక్షల చెక్కు అందజేత..

**అగసనూరు(కోసిగి), నవంబరు 4, ప్రభాతవార్త :**
విజయనగరం సమీపంలో పలాసా వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన కోసిగి మండలం అగసనూరు వాసి కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన పరిహారంపు చెక్కును మృతుడి కుటుంబానికి అందింది.. దీంతో శనివారం మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి చేతుల మీదుగా మృతి చెందిన చాకలి తాయప్ప తల్లిదండ్రులకు అందజేసారు..రెండు రైలు ఢీ కొన్న సంఘటనకు సంబందించి అందులో ప్రయాణం చేస్తున్న పలువురు మృతి చెందగా వీరిలో కోసిగి మండలం అగసనూరు గ్రామానికి చెందిన చాకలి తాయప్ప కూడా ఉన్నారు.. దీంతో మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలు పరిహారం ప్రకటించగా, కేంద్ర రైల్వే శాఖ కూడా మరో రూ.10 లక్షల పరిహారాన్ని ప్రకటించడంతో రూ.20 లక్షల చెక్కును మృతుడి కుటుంబానికి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ద్వారా దీనిని అందించారు..కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..



## నిర్ధేశించిన లక్ష్యాన్ని చేధించండి

- రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ఖచ్చితమైన ప్రణాళిక సిద్ధం చేసుకోండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, నవంబరు 4,. ప్రభాతవార్త ప్రతినిధిః**



జిల్లాలో చేపట్టిన రీ సర్వే ప్రక్రియను పకడ్బందిగా చేపట్టి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అన్నిమండలాల తహాశీల్దార్‌లను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వైయస్‌ఆర్ సెంటనరీ హాల్‌లో రీ సర్వే, ఆర్ఓఆర్ కేసులు మ్యూటేషన్ సేవలు, భూ సేకరణ, పరాయికరణ వ్యవసాయ భూముల కేటాయింపు ఇనాం సర్వీసు భూముల తదితర నిర్దేశిత రెవిన్యూ లక్ష్యాల సాధనమైన జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తహాశీల్దార్‌లను అదేశించారు. రీసర్వే ప్రక్రియ గడువులోగ పూర్తిచేసేందుకు ఖచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అన్ని మండల తహాశీల్దార్‌లను కలెక్టరు అదేశించారు. సూక్ష్మప్రణాళిక సిద్ధం చేసుకోవడంతో పాటు ప్రతిరోజు ఏ మేర రీ సర్వేపనులు పూర్తి అయ్యాయో నివేదికలు ఇవ్వాలని సంబంధిత ఆర్డీఓలను కలెక్టరు అదేశించారు. బనగానపల్లె, అవుకు మండలాల్లో ఎందుకని సర్వే పనులు జరగడం లేదని అందుకు గల కారణాలు వివరించాలని ఆర్డీఓను కలెక్టరు ప్రశ్నించారు. మ్యూటేషన్ ఖచ్చితంగా అప్లోడ్ చేయాలన్నారు. భూ వివాదాల డిస్ప్యూట్స్‌కు సంబంధించిన స్పందన కార్యక్రమంలో అనేక ధరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో సంబంధిత తహాశీల్దార్‌ల విఆర్ఓలు ప్రతే ్యక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జేసి మాట్లాడుతూ సిసిఎల్ఎల నుంచి ఎలా చేయాలో అన్ని కొన్ని అదేశాలు వచ్చాయని అందరికి పంపడం జరిగిందని అందరు తహాశీల్దార్ ప్రకారమే సర్వే పనులు చేయాలన్నారు. విఆర్ఓలు అశ్రద్ధ చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో వున్న మ్యూటేషన్ ధరఖాస్తులు బియాండ్ ఎల్‌లోకి వెళ్లకుండా నిర్ణిత గడువులోగ పరిష్కరించాలన్నారు. ఈసమావేశంలో డిఆర్వో పుల్లయ్య, ఎడిసర్వేల్యాండ్స్ సంబంధిత డివిజన్ మండలానికి ఆర్డీఓలు, తహాశీల్దార్‌లు రీ సర్వే డిప్యూటి తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

## హాస్పటల్ సిబ్బంది నిర్లక్ష్యానికి నిండుప్రాణం బలి..!

**కర్నూలు అర్బన్, నవంబరు 4, .ప్రభాతవార్తః**
కర్నూలు టౌన్ ఎన్‌ఆర్‌పేటలో ఉన్న హమిత అసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి ఒక నిండుప్రాణం బలి అయింది. వివరాల్లోకి వెళ్లితే జోహరాపురం హౌసింగ్ బోర్డు కాలనీలో ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న చిన్నబాబు (45) భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. 3వ తేది ఆరోగ్యం బాగ లేక డా.లక్ష్మీకాంత్‌రెడ్డి దగ్గరకు వెళ్లారు చిన్నబాబుకు సీరియస్‌గా ఉన్న కారణంగా ఎన్‌ఆర్‌పేటలో వున్న హమిత అసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ పెషెంట్‌కు అనస్థిషియ డా.హరికృష్ణ చెకప్ చికిత ్స మొదలు చేశారు అయితే అక్సిజన్ సిలిండర్ ఖాళీ అయిన విషయాన్ని చెకింగ్ చేసుకోకుండా ఉన్నవిషయాన్ని గమనించని హాస్పటల్ సిబ్బంది చికిత్స చేయడంతో అరగంటలో చిన్నబాబుకు శ్వాస అడక తీవ్ర ఇబ ్బంది పడి ప్రాణాలు విడిచారు. ఈవిషయాన్ని భార్య బంధువులు ఆసుపత్రి మేనేజర్ కృష్ణను వివరణ అడగ్గా గుండె సంబంధిత సమస్యతో చనిపోయారని ఇక్కడ డాక్టరు లేనందున వేరో అసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా పెషెంట్ తాలుకు బంధువులకు చెప్పానని మేనేజర్ కృష్ణ తెలిపారు. చిన్నబాబు బంధువులు కార్డియాక్ డాక్టరు లేకుంటు ఎందుకు అడ్మిట్ చేసుకున్నారు. అని అడిగారు. అనస్థిషియా డాక్టరు ఉన్నందుకు మేం ఆయనతో చికిత్స మొదలుపెట్టామని మేనేజరు తెలిపారు. ఇదేవిషయాన్ని పెషెంట్ తాలుకవారు డిఎంఅండ్‌హెచ్‌ఓకు తెలిపారు. ఎక్వరీకి వచ్చిన అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆసుపత్రిలోని పెషెంట్ తాలూకువారితో మేనేజరుతో మాట్లాడిన అనంతరం ఇక్కడ అక్సిజన్ సిలిండర్లు ఉన్నాయని అక్సిజన్ టెక్నిషియన్ ఈరోజు సెలవులో ఉన్నారని తెలిపారు. ప్రాథమిక విచారణ చేసిన రిపోర్టును డిఎంఅండ్‌హెచ్‌ఓకు అందజేస్తానని తెలిపారు. పెషెంట్‌వారి బంధువులు న్యాయం చేయడానికి ఎన్నిరోజులు సమయం తీసుకుంటారని అడిగిన ప్రశ్నకు త్వరలో విచారణ చేసి రిపోర్టు ఇస్తామని అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు. ఇలా ఉండగా పెషేంట్ చనిపోయిన తరువాత చికిత్స చేసిన డాక్టరు గానీ అంకిత్ అసుపత్రి ఎండి వారు రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. పెషెంట్ తాలూకు వారు పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఆసుపత్రికి ఏవరు రాకపోవడంతో చేసేది ఏమి లేక అర్థరాత్రి బాడీని తీసుకొని కన్నీరుమున్నిరు అవుతూ వెళ్లిపోయారు.



## ఘనంగా వాసుదేంద్రతీర్థుల ఆరాధన వేడుకలు



**మంత్రాలయం,నవంబర్ 4,ప్రభాతవార్త:**
కర్ణాటకలోని కెంచన్‌గూడలో వెలసిన శ్రీ వాసుదేంద్రతీర్థుల ఆరాధన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారి బృందావనాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి ఉదయం నుండే సుప్రభాతసేవ, నిర్మల విసర ్జన సేవతో పాటు మహా మంగళహారతి ఇచ్చారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తరలివచ్చిన భక్తులకు పీఠాధిపతి తప్త ముద్రధారణ చేశారు. పీఠాధిపతి భక్తులను స్వామివారి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.



# ఉల్లి గిల్లుడు..!

**(మొదటి పేజీ తరువాయి)** : బియ్యం ఎలాగో కూరలు చేసుకోవడానికి గానీ, ఇతర అవసరాలకు ఉల్లిపాయలు తప్పనిసరిగా వినియోగిస్తారు.. ఉల్లిధరలు పెరగడంతో జిల్లాలోని రైతు బజారుల్లో నాసిరకం ఉల్లి అందుబాటులోకి తీసుకొచ్చారు..వీటిని కొనుగోలు చేయడానికి వినియోగదారులు ఆసక్తి ప్రదర్శించడం లేదు.. మార్కెట్ కన్నా రైతు బజారులో తక్కువగా ఉంటుందని ఆశపడిన ప్రజలకు నిరాశే మిగిలింది.. దీంతో ప్రజలు బహిరంగ మార్కెట్లో అధిక ధరలు వెచ్చించి ఉల్లి కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకున్నాయి.. పెరిగిన ధరలతో సామాన్యులు ఉల్లిపాయలు కొనడానికి సాహసించడం లేదని, కిలో రెండు కిలోలు తీసుకునే మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలు సైతం అర కిలో, పావు కిలోలకే పరిమితం అవుతున్నారు.. ఇటీవల ఎన్నడు లేని రీతిలో కిలో టమోట ధర రూ.100 పైగా పలికిన పరిస్థితులను వినియోగదారులు గుర్తు చేసుకుంటున్నారు.. ఇదే రీతిలో ఉల్లి ధర పెరిగినా ఆశ్యర్యపోవాల్సిన పరిస్థితులను కూడా గుర్తుకు తెచ్చుకుంటున్నారు..వర్షాభావ పరిస్థితులతో పాటు తగ్గిన ఉల్లి సాగు విస్తీర్ణం, పరిగా నీరందకపోవడం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా పంట దిగుబడులపై తీవ్రమైన ప్రభావం చూపాయని రైతులు తెలుపుతున్నారు..ఇక కర్నూలు జిల్లాలో ప్రతి ఏటా సాధారణంగా రైతులు లక్ష ఎకరాల్లో ఉల్లి సాగు చేస్తుండగా, ఈ ఏడాది అది 55 వేల ఎకరాలకు పడిపోయింది.. ఫలితంగా 45 శాతం ఉల్లి సాగు తగ్గినట్లు అధికారులు వివరిస్తున్నారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో కూడా అడపాదడపా వేసే రైతులు కూడా నష్టాలు వస్తున్నాయని ఉల్లి పంట వేయడానికి సాహసించడం లేదు.. మరోవైపు ఉల్లి ధరలు పెరుగుతున్నప్పటికి అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ప్రతి ఇంట్లో కూరలు వండటానికి ఉల్లిపాయలు అవసరం నూరు శాతం ఉంటుంది..ఉల్లిపాయ ఎంత రూటు ఉన్నప్పటికీ కొనుక్కోవడం తప్పడం లేదని, ఇది సామాన్య ప్రజలకు భారంగా మారిందని అంటున్నారు.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కృత్రిమ కొరతపై దృష్టి సారించి సరసమైన ధరలకు ఉల్లిపాయలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

## 11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

**వెలుగోడు, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఎబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతు ఈ నెల 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎం.ఎస్.పి.జిల్లా నాయకులు నాగేశులు, ఆరోగ్యం పిలుపు నిచ్చారు. శనివారం మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎంతో కాలంగా వర్గీకరణకు పోరాటం చేస్తున్నామని, హైదరాబాద్‌లో జరిగే సభకు లక్షలాధిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనువాసులు, వెంకటలక్ష్మమ్మ, రవణమ్మ, సులోమణి, క్రెమ్మ, ప్రసాద్, రామాంజనేయులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**ఆత్మకూరు నవంబర్4, ప్రభాతవార్త:** ప్రజా ఆరోగ్య జాగ్రత్తాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టానాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పెద్దఎత్తున్న నిర్వహిస్తున్నారు. శనివారం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటిలో 3వ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంప రషీదులు సందర్శించారు. ముందుగా ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలపై ప్రముఖ వైద్యులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని సచివాలయాల వారిగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సుదీర్ఘ కాలంగా అనారోగ్యాలతో బాధపడుతున్న ప్రజలకు ఇది మంచి అవకాశమని తెలియజేశారు. గత నెల రోజుల పాటు ప్రతి ఇంటిలో ఉన్న కుటుంబాలకు ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించి వారి యెక్క జాగ్రత్తలపై దృష్టి సారించి ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, 16వ కౌన్సిలర్లు కురుపాటి విజయ్‌చౌదరి, వైసిపి జిల్లా జనరల్ సెక్రటరి మాజీ కౌన్సిలర్ తిమోతి, వార్డు కౌన్సిలర్లు మారుబోతుల విజయ, హరి, వైసిపి నాయకులు బేస్తా శ్రీనివాసులు, కుదుస్, షఫివుల్లా, రఫిక్, శాలిఫైల్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఎంఈఓ మొయినుద్దీన్‌ను సస్పెండ్ చేయాలి

**మంత్రాలయం, నవంబర్ 4, ప్రభాతవార్త:** విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్న మంత్రాలయం ఎంఈఓ మొయినుద్దీన్‌ను సస్పెండ్ చేయాలని ఆర్‌పివిఎఫ్‌జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా, కృష్ణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల సమయంలో ఎస్‌ఆర్ ఇవ్వడానికి రూ.5000 చొప్పున వసూలు చేశారన్నారు. పాఠశాలల తనిఖీల సమయంలో రూ.10,000 డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల టొరల్ డబ్బులు సొంతానికి వాడుకున్నారన్నారు. జెవికె పంపిణీలోనూ ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులు అక్రమంగా తనఖాతాలోని వేసుకున్నట్లు వెల్లడించారు. గతంలో ఈ ఎంఈఓ సస్పెండ్ అయినట్లు చెప్పారు. గతంలో పెద్దకడబూరు మండల ఎంఈఓగా విధులు నిర్వహిస్తూ ఓంనగర్ పాఠశాలలోని ఉపాధ్యాయుడు విధులకు వెళ్ళకుండా ఉన్నా లంచం తీసుకొని వేతనాలు మంజూరు చేశారన్నారు. కోసిగి మండలంలో సైతం ఒక్కొక్క ఉపాధ్యాయుడి నుండి రూ.10,000 తీసుకొని బదిలీలు చేశారన్నారు. ఎంఆర్‌సి నిధులను కూడా అక్రమంగా వాడుకున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇంత అవినీతికి పాల్పడుతున్న ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యుఎస్‌ఎఫ్, ఆర్‌పిఎస్‌ఎఫ్ నాయకులు సురేష్, నరేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ పోస్టర్లు ఆవిష్కరణ

**మంత్రాలయం, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఈనెల 8వ తారీఖున ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్ పోస్టర్లను ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తారీఖున విద్యార్థి సంఘాల బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని కార్మికులు, ప్రజాసంఘాలు చేస్తున్న ఆందోళన నవంబర్ 8 నాటికి 1000 రోజులు పూర్తికావస్తుందన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి నాలుగుసార్లు శంకుస్థాపనలు చేసి ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదన్నారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. విభజన హామీలు గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు రాజు, వీరేష్, రామాంజినేయులు, నవీన్, దస్తగిరి, రఘు, వినోద్, అంజి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి



**గోనెగండ్ల నవంబరు 4 ప్రభాతవార్త :** ఏళ్లు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ వేణుగోపాల్ కోరారు. శనివారం మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా గోనెగండ్ల, హెచ్ కైరవాడి, వేముగోడు, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ వేణుగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 68 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఈ కేంద్రాలలో 4,5 తేదిలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని అయన తెలిపారు. కేంద్రాలలో బీఎల్‌వోలు అందుబాటులో ఉండి ఓటరు జాబిత సవరణ చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది అక్టోబరు నాటికి 18 ఏళ్లు నిండిన వారు డిశంబరులోగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ ఉండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించండి



**ఉయ్యాలవాడ, నవంబర్4, ప్రభాతవార్త:** భవిష్యత్తుకు గ్యారెంటీ ఉండాలంటే ప్రజలందరు కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని ఆళ్లగడ్డ యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి అన్నారు. శనివారం భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఎవరైనా ఎదిరిస్తే అధికార బలంతో వారి పై కేసులు పెట్టి జైలులో ఉంచి పైశాచికానందం పొందుతున్నరన్నారు. మా అధినేత నారా చంద్రబాబు నాయుడి పై అన్యాయంగా కేసులు బనాయించి జైలులో ఉంచారన్నారు. కాని ప్రజలు చంద్రబాబు నాయుడు తప్పు చేశారంటే ఎవరు నమ్మడంలేదన్నారు. చివరికి న్యాయం గెలిచి జైలు నుండి బయటకు వచ్చారన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ దేవుడిని ప్రార్థిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు బోరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కూడాల నారాయణరెడ్డి, వడ్డెమాను గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**బేతంచెర్ల, నవంబర్4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంబాపురం గ్రామానికి చెందిన జి.మణిధర్ అనే వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఆర్‌ఎస్ రంగాపురం నుండి అంబాపురానికి నడిచి వెలుతుండగా దారి మధ్యలో నూతన సచివాలయ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురై స్పృహ తప్పి పడిపోయాడు. అటుగా వెలుతున్న వాహనదారులు, ఇతరులు గుర్తించి 108కు ఫోన్ చేయడంతో చికిత్స నిమిత్తం బేతంచెర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.

## చంద్రబాబుతోనే ఆంధ్ర అభివృద్ధి సాధ్యం-మాండ్ర



**జూపాడుబంగ్లా, నవంబర్ 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పరిస్థితులను చక్కదిద్ది, మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని, టిడిపి అధికారంలోకి రావడం అవసరమని టిడిపి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబు కార్యక్రామాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం ఇంటింటా ప్రచారం చేపట్టారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం అంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో నాగున్నరేళ్ల వైసీపి పాలనలో అన్ని రంగాలు భ్రష్టు పట్టి సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. వాటిని మళ్లీ సరిదిద్ది, గాడిలో పెట్టాలంటే దేశంలోనే గొప్ప విజన్‌నున్న నాయకుడిగా గుర్తింపు పొందిన చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. తెలుగుదేవం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అరెస్టుపై తెలుగు రాష్ట్రాలే కాదు, యావద్దేశం నిరసనలతో అట్టుడికిపోతుందన్నారు. బాబును కుట్రపూరితంగా జగన్‌సర్కార్ అరెస్టు చేసిందన్న అభిప్రాయం సర్వత్ర వ్యక్తమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, మాజీ ఎంపిపి వీరం ప్రసాదరెడ్డి, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, టిడిపి అధికార ప్రదితిధి కాకర వాడ చిన్న వెంకటస్వామి, నంద్యాల పార్లమెంట్ బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్‌కుమార్ యాదవ్, క్లస్టర్ కో ఆర్డినేటర్ గిరీశ్వరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ గుండం రమణారెడ్డి, న్యాయవాది నాగముణి, వీరారెడ్డి, మాబూఉశేన్, రమణారెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు రాణెమ్మ, ఖాతా రమేష్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, వెంకటేశ్వరరావు(బాబు), శాలు, సుధాకర్, కృష్ణయ్య యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, రవికాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని వెంటనే ఆపాలి

**ఆదోని, నవంబరు 4, ప్రభాతవార్త :** పాలస్తీనాలో గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను, యుద్ధాన్ని తక్షణమే ఆపేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమవంతుగా చర్యలు తీసుకోవాలని, ప్రపంచంలో శాంతి నెలకొల్పే విధంగా అందరు కృషి చేయాలని పట్టణంలోని అఖిలపక్ష పార్టీల నాయకులు, మతాల పెద్దలు కోరారు. శనివారం ఆదోని ఖాజీసాబ్ అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రపంచ శాంతికి ప్రతిఒక్కరు పాటుపడాలని కోరుతూ సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్ మాట్లాడుతూ ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఆ రెండు దేశాలు ఎంతగానో నష్టపోయాయని నేడు జరుగుతున్న ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం వల్ల అక్కడి ప్రజలు ఎంతోమంది చనిపోతున్నారని అమాయకులు నష్టపోతున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ యుద్ధం ఆపేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని కోరారు. పాస్టర్ డేనియల్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ రక్తపాతం వల్ల సాధించేది ఏమీ లేదని ప్రపంచ దేశాల్లో శాంతి కోసం ప్రతిఒక్కరు పాటుపడాలని కోరారు. యుద్ధాన్ని కోరేవాడు సైతాన్ అని ఆయన పేర్కొన్నారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన యుద్ధాలు న్యాయపరంగా జరిగేవని నేడు ఆధిపత్యం కోసం హక్కులు కాలరాసేందుకు జరుగుతున్నాయన్నారు. యుద్ధాల వల్ల మానవాళి సర్వనాశనం అవుతుందని అందువల్ల యుద్ధాన్ని ఆపాలని ఇందుకోసం భారత ప్రభుత్వం తనవంతుగా కృషి చేయాలని కోరారు. ఆదోని ఖాజీసాబ్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం శాంతిని కోరుకుంటుందని దీని కోసమే అందరు పాటుపడాలన్నారు. జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఇప్పటికే వేలాదిమంది చిన్నారులు, పౌరులు మృతిచెందారని యుద్ధాన్ని ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ మాట్లాడుతూ యుద్ధం జరగడం వల్ల అందరు నష్టపోతారని శాంతి ఉండేలా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని వినతిపత్రం యొక్క విషయాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఖతిబ్ సాబ్ జునైద్ హష్మి, పెద్ద మసీదు కమిటీ చైర్మన్ సాదీ రవూఫ్, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అప్సర్‌భాష, నాయకులు ఎస్‌ఎంబి హన్ను, బుద్దారెడ్డి, రామచంద్ర, తిమ్మప్ప, అరెకల్ రామకృష్ణ, ఇస్మాయిల్, కన్నె జగదీష్, మనియర్ యునుస్, నారాయణపురం షేక్షావలి, మాజీ కౌన్సిలర్ షాషావలి తదితరులున్నారు.

## ప్రజల ఆరోగ్యమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

**బనగానపల్లె, నవంబర్4, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కుర్ని సంఘం డైరెక్టర్ మెటికెల శ్యామలదేవి, నందివర్గం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మిదేవి, ఎంపిటిసి మెటికెల నారాయణలు, ఎంపిడివో శివరామయ్యలు అన్నారు. బనగానపల్లె మండలంలోని నందివర్గం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడివో ఏ.శివరామయ్య, నందివర్గం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మిదేవి, రాష్ట్ర కుర్ని సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మెటికెల శ్యామలదేవి, ఎంపిటిసి మెటికల నారాయణ, వీరంరెడ్డి శేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దనే తొమ్మిది రకాల వైద్యపరీక్షలు చేస్తున్నారని వారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగానే గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో 1015 మందికి వైద్యపరీక్షలకు నిర్వహించినట్లు వారు తెలిపారు. రాష్ట్రమంటే కేవలం సంక్షేమ పథకాలు, అభివృద్ధికాదని రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమేనని వారు చెప్పారు. బనగానపల్లె మండలంలో ప్రజలందరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కొరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటి వద్దకే వైద్య సేవలు అందేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోహేల్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, వైసీపీ నాయకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోక్యోబి దర్గా పునర్నిర్మాణం పూర్తి

**వెలుగోడు, నవంబర్ 4, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిషత్ అధ్యక్షులు లాలం రమేష్ పునర్మిర్మాణం పనులు పూర్తి చేశారు. శనివారం దర్గాను సంధర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పులజైపాల్, పట్టణ అధ్యక్షులు ఎం.ఇలియాస్‌ఖాన్, ఖాదర్‌వలి స్ధానిక నాయకులు పాల్గొన్నారు.

## రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించండి

**--వెల్దుర్తి సిహెచ్‌సిని తనిఖీ చేసిన బొమ్మనరవిరెడ్డితో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న..**

**వెల్దుర్తి, నవంబర్4, ప్రభాతవార్త :** రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి అన్నారు. స్థానిక సిహెచ్‌సి వైద్యశాలను శనివారం ఆయన మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్నతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వైద్యశాలలో సిబ్బందితో మాట్లాడుతూ రోగులకు వైద్యసేవలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవిరెడ్డి జడ్పీటిసి సుంకన్నతో కలిసి మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి సహకారంతో జగనన్న వైకాపా ప్రభుత్వంలో వెల్దుర్తి సిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా చేసి కోట్లాది రుపాయలు ఖర్చుపెట్టి అన్ని రకాల మౌలికవసతులు కల్పించడం జరిగిందన్నారు. రోగులకు వైద్యులు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. వైద్యులు, వైద్యసిబ్బంది ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేశారని గుర్తుచేశారు. ఈ వైద్యసేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## మౌనస్వామి అశ్రమంకు నిత్యవసర సరుకులు అందజేత



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్04, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో గల సాదువుల మౌనస్వామి అశ్రమం కు వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహించేందుకుగాను శనివారంనాడు తిరుపతి గ్రామానికి చెందిన నరసింహ, దామోధర్ ఇరువురు స్నేహితులు అశ్రమంకు ఇరవై వేల రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులు విరాళంగా అందజేసారు. కాగా దాతలు మాట్లడుతూ శ్రీశైలక్షేత్రంను సందర్శించే భక్తులకు అశ్రమాల ద్వారా అన్నదానం జరపటం ఎంతో సంతోషించదగ్గ విషయం అని అన్నారు. తమకు కలిగిన సంకల్పం ద్వారా ప్రేమతో నిత్యవసర సరుకులను అందజేయడం జరిగిందని తెలిపారు. అన్ని దానలలో కన్నా అన్నదానం మిన్న అన్న సంకల్పంతో చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఉద్యోగి జి.మల్లికార్జున, అశ్రమ నిర్వాహులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు సవరణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆలూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** ఓటరు సవరణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్, ఏఈఆర్ఓ రామాంజనేయులు అన్నారు. శనివారం పట్టణంలోని 128నుండి 132పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామాంజనేయులు మాట్లాడుతూ ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్లు గ్రామ, పట్టణాలలో ఉన్న బిఎల్ఓల దగ్గర ఓటు సవరణ, నూతన ఓటు నమోదును సరిచేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్, జిల్లా అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 4,5వ తేదీల్లో ప్రత్యేక ఓటరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఓటర్లు తమ ఓటు వివరాలను తెలుసుకుని ఏవైన మార్పులు, కొత్త ఓటరు కొరకు దరఖాస్తు చేసుకునే వారు మీ సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ల వద్ద ఉన్నటువంటి ఓటరు లిస్ట్‌లో చేసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నందు బూత్‌లెవెల్ ఆఫీసర్లు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు.

## కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై ఉద్యమించాలి..

**ఆదోని, నవంబరు 4, ప్రభాతవార్త :** కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై ఉద్యమించాలని..విశాఖ స్టీల్ ప్లాంట్ పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని..పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి తిరుమలేష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్‌భాష, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీను, పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి సోమశేఖర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ, బిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్, ఐసా డివిజన్ కార్యదర్శి అనిల్, డిఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్‌లు పిలుపునిచ్చారు. వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆద్వర్యంలో శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల నందు విద్యార్థుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32మంది విద్యార్థి, యువజనుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమన్నారు. దీనికి వ్యతిరేకంగా వామపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ నెల 8నాటికి కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలు 1000రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆద్వర్యంలో ఆరోజు విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పార్లమెంట్ నిర్మాణానికి కూడా ఉక్కునందించిన వంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఎలా ప్రైవేటీకరణ చేస్తారని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధనే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, పిడిఎస్ఓ పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు అశోక్, శివ, ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ సహకార కార్యదర్శి మల్లికార్జున, బిడిఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి సుభాష్, ఎస్‌ఎఫ్ఐ పట్టణ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం 110 బస్తాలు పట్టివేత

**--ఇద్దరిపై కేసు నమోదు చేసిన వెల్దుర్తి పోలీసులు..**

**వెల్దుర్తి, నవంబర్4, ప్రభాతవార్త :** స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని మదార్‌పురం గ్రామ సమీపంలో ఎన్‌హెచ్-44 జాతీయరహదారిపై వ్యాన్‌లో తరలిస్తున్న రేషన్‌బియ్యాన్ని పట్టుకున్నట్లు వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డోన్‌కు చెందిన ఐచర్ వాహన డ్రైవర్ అష్వక్ వెల్దుర్తికి చెందిన శోభన్‌వద్ద నుంచి రేషన్‌బియ్యాన్ని తీసుకురమ్మని డోన్‌కు చెందిన వీరకుమార్ తనకు ఫోన్‌చేసినట్లు వాహన డ్రైవర్ పోలీసుల విచారణలో తెలిపారు. ఒక్కో సంచిలో 50 కేజీల బియ్యం ఉన్నట్లు దాదాపు 5500 కేజీల బియ్యాన్ని తరలించేందుకు సిద్ధపడగా రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా పట్టుబడ్డారన్నారు. ఐచర్‌వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీంతో వాహన డ్రైవర్, వెల్దుర్తికి చెందిన శోభన్‌బాబుపై కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## నేడు ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్

**ఆళ్లగడ్డ, నవంబరు 4, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కుకోసం కొత్తగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ హెచ్ హరినాథ్‌రావు తెలిపారు. శనివారం తమ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కొత్తగా ఓటరు నమోదుకోసం శనివారం నుండి ఆదివారం వరకు రెండు రోజుల స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందు కోసం మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. గత 27వ తేదిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచరించామని ఆ జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తాం

**:- ఏపిఓ భక్తవత్సల్యం**

**హొళగుంద, నవంబరు 4, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తామని ఏపిఓ భక్తవత్సల్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వలసలు వెళ్లకుండ అవగాహన కల్పించినట్లు తెలిపారు. సోమవారం నుండి జాబ్‌కార్డు కలిగి ఉన్న ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. మండలంలో 601మందికి ఉపాధి పనులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో దండోర, మైకెల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు ఉపాధి పనికి వచ్చేందుకు సిద్దంగా ఉంటే పని ఇవ్వడానికి తాము కూడా సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. కావున ఎవ్వరు కూడా వలసలు వెళ్లకుండ ఉన్న గ్రామాల్లో పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఎన్‌ఆర్‌ఈజిఎస్ సిబ్బంది తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కుల పంపిణి

**నంద్యాల క్రైం, నవంబరు 4, ప్రభాతవార్త:** శ్రీశైల నియోజకవర్గ పరిధిలోని మండల ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద 44 మందికి రూ.39.43 లక్షల చెక్కులను అందజేశామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ వైఎపీసీడ్స్ జగన్ క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. వైసీపీ గెలుపే లక్ష్యంగా అనేక పథకాలపై విజయవంతం చేయాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా గ్రామ గ్రామానికి వెళ్లి మంచి వెలుబుచ్చాలని తెలిపారు.

## 'పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహశీల్దార్'

**తుమ్మలపెంట(కొలిమిగుండ్ల), నవంబరు 4, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట, కొలిమిగుండ్ల తదితర గ్రామాల పోలింగ్ బూత్‌లను మండల తహశీల్దార్ ధోనీ ఆల్‌ఫ్రైడ్ శనివారం పరిశీలించారు. ప్రత్యేక ఓటరు జాబితాపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడానికి సిబ్బంది శ్రద్ధతో పనిచేయాలని ఆయన సూచించారు. ఓటరు నమోదు తో పాటు, మార్పులు, చేర్పులకు అవకాశం వుంటుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ప్రతి ఓటరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పెర్కొన్నారు.

## దళితులకు జగన్‌రెడ్డి నమ్మకద్రోహం

**కర్నూలు న్యూసిటి, నవంబరు 4, ప్రభాతవార్త:** నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసిలు అంటూ నమ్మించి గొంతుకోస్తున్న జగన్‌రెడ్డి అధికార పార్టీ రౌడీమూకలు దళితులపై రెచ్చిపోయి దాడులకు పాల్పడు తున్నారని వైకాపా సామాజిక న్యాయబస్సుయాత్ర చేసే నైతికత లేదని కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్ అన్నారు. శనివారం జిల్లా టిడిపి కార్యాలయంలో కర్నూలు పార్లమెంటు ఎస్సీసెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్‌తో కలిసి విలేఖరులతో మాట్లాడడం జరిగింది. ఈసందర్భంగా అకేపోగు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని జగన్ పాలనలో దళితులపై జరిగినన్ని దాడులు దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు ఎన్నడు జరగలేదని నాలుగు సంవత్సరాల్లో దళితులపై 6వేలకు పైగా దాడులు చేశారని ఇటీవలే కంచికచర్ల దళితయువకుడు కాండ్రు శ్యాంకుమార్‌పై జరిగిన అమానుషదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడిలో ఏ 1, జగన్‌మోహన్‌రెడ్డి అయితే ఏ 2 ముద్దాయి హర్షవర్ధన్‌రెడ్డి అని తెలిపారు. దళితయువకుడు శ్యాంపై జరిగిన దాడిచేసి మూత్రం పోసి తాగమనడం నీచం దుర్మార్గమన్నారు. జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో కూతవేటు దూరంలోనే సీతానగరంలో వెంకటరెడ్డి దళిత మహిళపై అత్యాచార్యం చేశారని దళితులపై ఇంత పెద్ద ఎత్తున దాడులు జరుగుతుంటే వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. మేరుగ నాగార్జునకు సామాజిక బస్సుయాత్ర చేసే నైతిక హక్కులేదన్నారు. దళితులపై దాడులు చేస్తే ఇకపై పెద్దఎత్తున ఉద్యమిస్తామని దళితులపై జరుగుతున్న దాడులను మానుకోవాలని జగన్ ప్రభుత్వానికి సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యదర్శి పోతురాజు రవికుమార్, రెడ్డిపోగు భాస్కర్, సురేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా పథకం..పేదలకు వరం



**మంత్రాలయం, నవంబర్ 4, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుపేదలకు అమలు చేస్తున్న వైఎస్ఆర్ బీమా పథకం నిరుపేదలకు ఓ వరం లాంటిదని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన గార్లదిన్నె లక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో శనివారం మృతి చెంది ంది. మృతురాలు వైఎస్ఆర్ బీమాలో సభ్యురాలుగా ఉండడంతో ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేసింది. ప్రస్తుతం తక్షణ సహాయంలో భాగంగా మృతురాలి కటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ చేతులమీదుగా అందజేశారు. మిగిలిన నగదును త్వరలోనే నామినీ ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. వీరివెంట వెల్ఫేర్ అసిస్టెంట్ అనిత, మాజీ ఎంపిటిసి గోసిభట్ల వీరేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## కరువురీత్యా పశుసంరక్షణ కోసం తక్షణ చర్యలు



**ఆదోనిలీగల్, నవంబర్04, ప్రభాతవార్త ;** కరువు ఈ యేడాది విళయ తాండవం చేస్తున్న నేపథ్యంలో పశుసంవర్ధక శాఖ రైతులు పశుసంరక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ (జేడీ) డాక్టర్ కె.రామచంద్రయ్య పేర్కొన్నారు. శనివారం ఆదోనిలోని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో పశుసంరక్షణశాఖ డివిజన్ స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ పి.వి.రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశనికి 15 మండలాల వెటర్నరీ డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడారు. జిల్లాలో 24 కరవు మండలాలు ఉనాన్యని, ఆదోని డివిజన్లో 15 మండలాలు ఉన్నాయన్నారు. కరవు కరువురీత్యా వారివారి పరిధిల్లోనే టీయంఆర్ దానామృతం ఎంత అవసరమయో వెటర్నరీ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. 500 టన్నులు అవసరం ఉందని ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని జేడీ తెలిపారు. గడ్డి కత్తిరించే యంత్రాలు మండలానికి పది చొప్పున 70 శాతం సబ్సిడీతో సరఫరా చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లావ్యాప్తంగా 1100 టన్నుల టీఎంఆర్ దానామృతం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో 250 గడ్డి కత్తిరించే యంత్రాల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా జిల్లాకు సెక్స్ సార్టెడ్ సెమెన్ (ఎస్ఎస్ఎస్) పశువులకు వాడే యదసూదులు ఇచ్చామన్నారు. ఒక్కొక్క సూది రూ.1350 ఉంటుందని, అందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.850 పోగా రైతు రూ.500 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సూదుల ద్వారా కేవలం పశువులకు పేయ దూడలు మాత్రమే పుడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని దాదాపు 30 మది డాక్టర్లు, కార్యాలయ స్బింది సాయిబాబా, డీడీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చుమర్రిలో గడప గడపకు మనప్రభుత్వం కార్యాక్రమంలో ఎంఎల్ఏ దృష్టికి తెచ్చిన సమస్యలు

**– మస్యలను పరిష్కరించమనీ సంబంధిత అధికారులను ఆదేశించిన ఎంఎల్ఏ తొగురు ఆర్థర్**



**పగిడ్యాల, నవంబరు 4,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పాతముచ్చుమర్రిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఏ తొగురు ఆర్థర్‌కు గ్రామస్తులు పలు సమస్యలను వివరించారు. స ్పదించిన ఎంఎల్ఏ సంంధిత అధికారులను సమస్యలను పరిష్కరించమనీ ఆదేశించారు. బిసీకాలనీ బియ్యంసక్రమంగా డీలర్లు పంపిణీ చేయడంలేదనీ, అదేవిధంగా కొళ్ళాయిలు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలనీ కాలనీవాసులు కోరారు.బియ్యం వినియోగదారులకు ఎందుకు సక్రమంగా పంపిణీ చేయడంలేదనీ కోరగా పైనుంచి రావడంలేదనీ సమాధానం ఇచ్చారు. దీంతో తహశీల్దార్ భారతిపై ఎంఎల్ఏ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే జెసికి ఎంఎల్ఏ ఫోన్‌చేసి సమస్యను వివరించగా పరిష్కరిస్తామనీ తెలిపారు. నీటిససమ్యను, విద్యుత్ సమస్యను పరిష్కరించాలనీ ఎంఎల్ఏ ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ పి.సుభాన్, జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీజెడ్పీటిసి నాగిరెడ్డి,ఎంపిపి మల్లేశ్వరి, రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎం శ్రీనివాసులు, మండలజెంసువెంకటేశ్వర్లు, సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు , ప్రజలుపాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంఎల్ఏ :** అంగన్‌వాడీ కేంద్రం -1, ఎంఎల్ఏ తనిఖీ చేశారు. పిల్లలకుపౌష్టికాహారం అందించాలనీ రుచికరమైన ఆహారం అందించడంలేదని సిబ్బందిపై ఎంఎల్ఏ అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ 100కోట్లతో 13 ఎకరాల్లో నంద్యాలో కలెక్టరు ఇంటిగ్రేటెండ్ కాంప్లెక్సు నిర్మాణము - ఈఈ



**నంద్యాల,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో నూతనంగా జిల్లా ఏర్పాటు అయిన పిదప మొదటిగా మననంద్యాలకు రూ 100కోట్ల,తో 13 ఎకరాల్లో ఇంటిగ్రేటెండ్ కలెక్టరు కాంప్లెక్సు నిర్మాణము చేపట్టుతున్నట్లు రోడ్డు భవనాలశాఖ ఈఈ శ్రీదరరెడ్డి చెప్పారు. శనివారము నంద్యాలలోని తన చాంబరులో ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ మన నంద్యాల జిల్లాలో వివిద అబివృద్ధి పనులు చాలా శరవేగముగా సాగుతున్నాయని ఈఈ శ్రీదరరెడ్డి చెప్పారు. ముఖ్యంగా ఏడు నియోజక వర్గాల్లో హైపాక్ సర్వే కింద 14 రోడ్లుకు గాను రూ 45 కోట్లు మంజూరు కావడము జరిగిందని చెప్పారు. అలాగే నియోజక వర్గంలో రూ 150కోట్ల వివిద అబివృద్ధి పనులుచేపట్టామని చెప్పారు. ఇందులో బేతంచెర్లలో రూ 19 కోట్లతో పూర్తి చేసిన వివిద పనులను రేపు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాదరెడ్డి ప్రారంబించనున్నారని చెప్పారు.అలాగే అళ్లగడ్డ నియోజక వర్గంలో రూ 60కోట్లతో పనులు చేపట్టామని చెప్పారు. అందులో రూ 30 కోట్లతో పనులు పూర్తి కాగా వాటిని ప్రారంబించడము జరిగిందని చెప్పారు.అలాగే బనగానపల్లె నియోజక నియోజక వర్గంలో రూ 23 కోట్లతో కాశిరెడ్డినాయక తాండ వరకు 20కిలో మట్టి రోడ్డు వేస్తున్నామని చెప్పారు. దీనికి టెండరు ప్రక్రియ ప్రారంబించామని చెప్పారు. డోన్ నియోజక వర్గంలో రూ 150కోట్లకు గాను బేతంచెర్లలో బిసి హస్టలు భవనము, డోన్‌లో ఐటిఐ .బేతంచెర్లలో యంయస్‌యప్‌ఈ ,అలాగే బేతంచెర్లలో వాల్మీకి భవనము,డోన్‌లో స్పోర్ట్స్‌క్లబ్,అలాగే డోన్‌లో సోషియల్ వేల్పేరు కార్యాలయం,అలాటే కోర్టు భవనము,అలాగే రూ23కోట్లతో గార్లదిన్నె,బూర్గల,కోన వరకు సింగిల్,డబుల్ రోడ్డు,పనులు నిర్మాణములో ఉన్నాయని చెప్పారు.అలాగే డోన్ క్రిష్టగిరి నిర్మాణము పూర్తి అయిందన్నారు. ప్యాపిలి,డోన్ 4లైన్‌ల నిర్మాణము పూర్తి చేయడము జరిగిందని చెప్పారు.అలాగే నంద్యాలో బొగ్గులైన్ 4లైన్ ,డివైండరు నిర్మాణమునకు రూ 13కోట్లు మంజూరు అయిందని చెప్పారు. అలాగే తిరుపతి ఈఓ దర్మారెడ్డి చిరకాల కోర్కె అయిన పారుమంచాల బ్రిడ్జి కోసం రూ 5 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. మొత్తం జిల్లాలోని 7నియోజక వర్గాల్లో అర్‌అండ్‌బి శాఖలో పనులు వేగముగా జరుగుతున్నాయని చెప్పారు. అర్థిక మంత్రి బుగ్గన రాజేం ద్రనాదరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఈ పనులను మంజూరు చేయించారని చెప్పారు. అన్నింటికి మించి నూతనంగా ఏర్పాటు అయిన నంద్యాల జిల్లాకు కలెక్టరు కాంప్లెక్సునిర్మాణమునకు అన్ని జిల్లాల కంటే మన జిల్లాకు మొదటి వరుసలో మంజూరు అయ్యాయిన ఈఈ శ్రీదరరెడ్డి వివరి ంచారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి



**ప్యాపిలి నవంబరు4(ప్రభాతవార్త):** మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామానికి చెందిన రాజకల కుమార్తె వర్షిణి వైద్యచికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 80వేల రూపాయల చెక్కును శనివారం గ్రామ సర్పంచ్ జోన్నగిరి సరోజమ్మ అందించారు. గ్రామానికి చెందిన రాజకల గ్రామంలో తండ్రి సూర్యనారాయణ వద్ద ఉంటుంది. ఆమె కుమార్తె వర్షిణికి ఏడాది క్రితం డెంగ్యు జ్వరం రావడంతో ప్రవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స కోసం రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు చేసింది. గ్రామ సర్పంచ్ జోన్నగిరి సరోజమ్మను కలిసి ఆర్థిక కష్టాల నుండి ఆదుకోవాలని కోరింది. దీనిపై స్పందించిన సరోజమ్మ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహాయ సహకారాలతో సిఎం సహాయనిధి కింద 80వేల రూపాయలను మంజూరు చేయించి చెక్కును అందించారు. కుమారె ్త చికిత్స కోసం ఖర్చుచేసి ఆర్థిక కష్టాలలో ఉండగా సిఎం సహాయనిధి నుండి నిధులను మంజూరు చేయించి ఆదుకున్న సర్పంచ్ సరోజమ్మకు రాజకల, తండ్రి సూర్యనారాయణలు కృతజ్ఞతలు తెలిపారు.

## అబివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు-జెడ్పీటిస్సీ



**జూపాడుబంగ్లా,నవంబర్ 4, ప్రభాతవార్త :** అబివ ృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని జెడ్పీటిస్సీ సభ్యులు పోచా జగదీశ్వరరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని పాత సినిమా థియోటర్ ఆవరణలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో మండలంలోని రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. నంద్యాల జిల్లా కేంద్రానికి అనుసంధానం చేస్తూ పారుమంచాల నుండి తూడిచెర్ల వరకు,పారుమంచాల నుండి రోళ్లపాడు వరకు, విద్యూరు నుండి పారుమంచాల వరకు దాదాపు 25 కిలో మీటర్ల వరకు తారు రోడ్లు మంజూరుకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందన్నారు. నంద్యాల -నందికొట్కూరు రోడ్డు నుండి పారుమంచాల గ్రామం వరకు(వయా: చెరుకు చెర్ల బైరాపురం,తిమ్మాంపురం మీదుగా) 9.8 కిలో మీటర్లు రూ.665 లక్షలు,పారుమంచాల నుండి రోళ్లపాడు వరకు 7.4 కిలోమీటర్లు రూ.550 లక్షలు, పారుమంచాల నుండి మద్దూరు వరకు (వయా :తూడిచెర్ల మీదుగా) 9.70 కిలో మీటర్లు రూ.480 లక్షలు మంజూరుకు ఆర్థిక శాఖ అనుమతినిచ్చిందన్నారు. ఈ రోడ్లు టెండర్ దశలో వున్నాయని, అతి త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలోని అత్యవసరమైన రోడ్లలకు నిధులు మంజూరు చేయడం పట్ల సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి, బైరెడ్డి సిద్ధార్థడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల,స్థానిక నాయకులు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో వారు హర్షవ్యక్తం చేయడం జరిగిందన్నారు. జూపాడుబంగ్లాలో నూతనంగా నిర్మించిన 6 పడకల ఆస్పత్రిని త్వరలో వైద్యశాఖ స్వాధీనం చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ జగనన్న ఆశ్వీదించి మరో మారు ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా 80 బన్నూరు సొసైటీ చైర్మెన్ వైవి రమణ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి అనుసంధానం చేస్తూ రోడ్లు నిర్మించడం హర్షనీయమని, నవంబర్ 9 తేది నుండి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై వైఎస్ఆర్‌సిపి జెండా ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు దొడ్డా సుదాకర్ మాట్లాడుతూ ఎన్నికల సర్వేకు వచ్చిన ఐప్యాక్ బృందం దృష్టికి తూడిచెర్ల రోడ్డు దుస్థితిని తీసుకునిపోవడం జరిగిందన్నారు. రోడ్డు నిరా ్మణం పనులు చేపడితేనే రాబోవు ఎన్నికలకు ప్రజలను ఓట్లు అడగగలమాని ఐప్యాక్ బృందానికి తెలపడం జరిగిందన్నారు. గ్రామానికి తారు రోడ్డు వేసేందేకు నిధులు మంజూరుకు కృషి చేసిన బైరెడ్డి సిధార్థరెడ్డికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి, జెసిఎ కన్వీనర్ నాగార్జునరెడ్డి, చెన్నారెడ్డి, తరుణ్ కుమార్‌రెడ్డి, సోషియల్ మీడియా మండల కన్వీనర్ జంగాల సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై అనుమానముతో హత్య చేసిన భర్త అరెస్టు



**కోవెలకుంట్ల,నవంబరు 4,ప్రభాతవార్త :** అనుమానము పెనుభూతముగా మారి ఏకంగా భార్యను కట్టెతో కొట్టి గొంతుపై కట్టె అదిమి పట్టి హత్య చేసిన ముద్దాయి నాగరాజును కోవెలకుంట్ల సర్కిల్ ఇంస్పెక్టరు రామానుజులు, కొలిమిగుండ్ల యస్ఐలు అరెస్టు చేసినట్లు డియస్‌పి వెంకటరామయ్య చెప్పారు.అయన తెలిపిన వివరాల మేరకు కొలిమిగుండ్ల మండలంలోని గోరుమాన్‌పల్లె గ్రామంలో ఈ నెల 1వ తేదిన నారాబోయిన నాగరాజు తన బార్య అయిన దనలక్ష్మి తోడలప్పై కట్టెలతో దాడి చేసి హత్య చేశాడని చెప్పారు.ముఖ్యంగా నాగరాజుకు బార్య ధనలక్ష్మిపై అనుమానము ఉండేదని అది పెనుభూతముగా మారడము జరిగింది.అయితేగ్రామంలోని పెద్దమనుషులు పలుమార్లు ఎంత చెప్పిన నాగరాజు వినిపించుకోకుండా అమెను హత్య చేయాలని తలంచి 1వ తేదిన ఇంట్లో ఉన్న ధనలక్ష్మిని కట్టెతో తొడలపై కొట్టి అటు తర్వాత కర్రెతో గొంతుపై ఉంచి అదిమి పట్టి హత్య చేశాడని చెప్పారు.దీనితో సిఐ రామానుజులు, యస్ఐలు దర్యాప్తు చేపట్టి శనివారము మద్యహ్నాము 3గంటలకు నాగరాజును అరెస్టు చేశారని చెప్పారు.

## 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

**ఆస్పరి,నవంబరు 4,ప్రభాతవార్త :** కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం..విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం..ఈ నెల 8న ఎల్‌కెజి నుండి పిజీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆస్పరిలో స్థానిక ఎస్‌సి బాలుర హాస్టల్‌లో విద్యార్థి,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,టిఎన్ఎస్ఎఫ్ తాలుక అధ్యక్షులు సిద్దు,ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి,జనసేన మండల అధ్యక్షులు అరవింద్,ఏపియుడబ్ల్యుజే మండల కార్యదరి ్శ మురళీలు హాజరై మాట్లాడారు. 32మంది విద్యార్థి,యువజనుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం నిరసిస్తూ జరుగుతున్న పోరాటం ఈ నెల 8నాటికి 1000రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష,విద్యార్థి,యువజన సంఘాలు ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతంలో కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో వైసిపి పెద్దలు నిద్రలో నటిస్తున్నారని రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. జగన్ కేసుల భయంతోనే మోడీ ముందు మోకరిల్లుతున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 8న విద్యాసంస్థల బంద్‌కు ప్రతిఒక్కరు మద్దతు తెలిపి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శులు ఈశ్వర్,రవి,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న,ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగప్ప,మండల నాయకులు వీరేష్,రంజిత్,విద్యార్థి,యువజన సంఘాల నాయకులు దస్తగిరి,రాఘవేంద్ర, నవీన్,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## గడివేముల పీహెచ్‌సీలో ప్రజలకు అందుబాటులో ఈసీజీ సేవలు

**గడివేముల, నవంబర్04, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని పీహెచ్‌సీలో ఈసీజీ సేవలు అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు మొల్లజాబిన్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆమె మాట్లాడుతూ 15 రోజుల్లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ సిస్టం అందుబాటులోకి వస్తుందని, అలాగే వారంలో రెండు రోజులు గడివేముల పీహెచ్‌సీలో గైనకాలజిస్ట్ డాక్టర్ కూడా అందుబాటులో ఉంఆరని చెప్పారు. గర్భిణీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పెద్దాసుపత్రిలో బుట్టా ఫౌండేషన్ వారి సేవలు



**కర్నూలు అర్బన్, నవంబరు 4, ప్రభాతవార్త:** కర్నూలు సర్వజన వైద్యశాల ఓపి విభాగం వద్ద సేవే పరమావధిగా బుట్టా ఫౌండేషన్ ద్వారా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో మాజీ ఎంపీ బుట్టారేణు శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటరంగారెడ్డిని కలిసి తమ సేవల గురించి వారితో ప్రస్తావించిన అనంతరం వాలంటీర్స్‌ను సోషల్ సర్వీస్‌కొరకు నియమించారు. దూరప్రాంతాలనుంచి వచ్చేవారికి చదువు వారికి ఆసుపత్రిలో ఉండే ఓపి విభాగాలు, స్కానింగ్ సెంటర్లు రక్తపరీక్షలు వివిధ వార్డులు మొదలైన వాటిని రోగులు ఎక్కడి వెళ్లాలో తెలియక తికమకపడుతూ అటుఇటు తిరుగుతూ చాల ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారి కొరకు ఈ వాలంటీర్లు ఈఆసుపత్రికి వచ్చిన వారికి రోగులకు ఓపి దగ్గర నుంచి వారిని వార్డు వద్దకు తీసుకుపోయి చూపించడానికి అడ్మిషన్ జరిగితే వార్డుకు చేరి ్పంచేంత వరకు బుట్ట ఫౌండేషన్ సేవలు ఉపయోగించుకోవాల్సిందిగా బుట్టా ఫౌండేషన్ సభ్యులు కోరుతున్నారు. తొలిసారి 5 మంది వాలంటీర్లతో మొదలు పెట్టామని ప్రజలకు రోగులకు ఇంకా అవసరమైతే మా ఫౌండేషన్ ద్వారా ఇంకొంతమంది వాలింటర్లను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈవిషయాన్ని ఆసుపత్రికి వచ్చే రోగులు గమనించాల్సిందిగా తెలిపారు.

## గుండెపోటుతో పోస్టల్ ఉద్యోగి మృతి



**బేతంచెర్ల,నవంబర్4,ప్రభాతవార్త:** స్థానిక పోస్టాఫీస్ నందు ప్యాకర్‌గా పనిచేస్తున్న జొల్లు బాలయ్య(52)అనే ఉద్యోగి శనివారం గుండెపోటుతో మృతి చెందాదు.పని నిమిత్తం డోన్‌కు వెళ్లి తిరిగి వచ్చేందుకు ప్రయత్నిస్తుండగా గుండెపోటుకు గురై డోన్‌లోనే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతుడికి భార్య బాలమ్మతోపాటు కుమారులు,కుమార్తెలు ఉన్నారు.

## పోలింగ్ బూత్‌లను తనిఖీ చేసిన తహశిల్దార్



**మంత్రాలయం,నవంబర్ 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని 52-బసాపురం,దిబ్బనదొడ్డి, ఖగ్గల్లు,కాచాపురం,రాంపురం,మాధవరం,చెట్నహళ్ళి గ్రామాల్లోఉన్న పోలింగ్ బూత్‌లను తహశిల్దార్ దేవ చంద్రశేఖర్ శనివారం తనిఖీ చేశారు.పోలింగ్ బూత్‌ల పరిస్థితి,మౌళిక సదుపాయాలైన తాగునీరు,విద్యుత్ సౌకర్యం,మరుగుదొడ్లు,అవసరమయిన ఫర్నిచర్ తదితర సదుపాయాలు ఉన్నాయా లేదా అంటూ పరిశీలించారు.నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.అదేవిధంగా ఈనెల 4,5వ తారీఖులలో ప్రభుత్వం ఓటరు నమోదుపై ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ రెండు రోజుల్లో ఎవరైనా నూతన ఓటర్లు నమోదు చేసుకోవచ్చాన్నారు.బిఎల్‌ఓలు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారన్నారు. కావున ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈకార్యక్రమానన్ని వినియోగించుకోవాలని సూచించారు.వీరివెంట ఆర్ఐ ఆనందు,హెచ్ఎం భాస్కర్,బొజ్జప్ప తదితరులు ఉన్నారు.

## ఎమ్మిగనూరులో స్కూల్ గేమ్స్ అండర్-17 బాలుర,బాలికల ఫుట్‌బాల్ పోటీలు



**ఎమ్మిగనూరు,నవంబరు 4,ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ గేమ్స్ అండర్-17 బాలుర,బాలికల ఫుట్‌బాల్ పోటీలను సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వళన చేసి క్రీడాకారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు,క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించాలని క్రీడలతో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వెళ్లి జాతీయ స్థాయిలో కూడా ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జోసేఫ్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు స్కూల్ గేమ్స్ అండర్-17 బాలుర,బాలికల ఫుట్‌బాల్ ఎమ్మిగనూరు నిర్వాహకులు ఆస్లామ్,అనీఫ్,శ్రీనివాసులు, నరసింహరాజు తెలిపారు. శనివారం సాయంత్రం 4గంటలకు ప్రారంభమయ్యే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలుర,బాలికల ఫుట్‌బాల్ పోటీలకు 13జిల్లాల నుండి బాలబాలికలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచితంగా భోజన వసతి కల్పించామని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే పోటీలను జయప్రదం చేయాలని క్రీడ ఉపాధ్యాయులను,విద్యాధికారులను సీనియర్ నాయకులు తెలిపారు. క్రీడాకారులను విద్యార్థులను కోరారు. సమావేశంలో పిఈటి ఉపాధ్యాయులు కవిరాజు,సిజి ఈరన్న,లతీఫ్,శ్రీరాములు,ఉమాపతి,రవీంద్ర,బబ్లూ,జెవికృష్ణ, సూరజ్,గంగాధర్,బసవరాజు,రాజులు పాల్గొన్నారు.

## నేడు తెదేపా వ్యవసాయ స్టీరింగ్ కమిటీ రాక



**తుగ్గలి,నవంబరు 4,ప్రభాతవార్త :** తుగ్గలి మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను చూసేందుకు నేడు తుగ్గలి మండలానికి తెలుగుదేశం పార్టీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ నాయకులు పత్తిపాటి పుల్లారావు,దేవినేని ఉమామహేశ్వరరావులు వస్తున్నట్లు తెదేపా రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్‌రాముడు,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయిన పంటలను టిడిపి వ్యవసాయ స్టీరింగ్ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సమాచార నివేదికను అందించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు,రైతులు పార్టీ సానుభూతిపరులు,అభిమానులు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి శ్రీనివాసులుగౌడ్,చెన్నంపల్లి మాభాష,బిసి సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ,ఎస్‌టి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రామునాయక్,రాతన కృష్ణమూర్తి చౌదరి,తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్.ఏ రైటింగ్‌లో భహుమతులు ప్రదానం



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్4,ప్రభాతవార్త :** శ్రీశైలంప్రాజెక్టు కాలనీలో ఏపి జెన్‌కో వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న డి.ఏ.వి.పాఠశాల విద్యార్థులకు విజిలేన్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా 8,9,10,విద్యార్థులకు ఎస్.ఏ రైటింగ్ కాంపిటేషన్స్ నిర్వహించడం జరిగిందని డి.ఏ.వి.పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ టి.కోటేశ్వరరావు తెలిపారు.కాపింటేషన్స్‌లో పాల్గోన్న వారిలో ఎనిమిదవ తరగతిలో మొదటి భహుమతి సి.హెచ్.లిఖిత,రెండవ భహుమతి టి.సునైనా తబుసుమ్,మూడవ భహుమతి సి.శాంభవి,తోమ్మిదవ తరగతిలో మొదటి భహుమతి బి,నాగప్రణతి,రెండవ భహుమతి వి.ఎస్.ఆదిత్యాకుమార్,మూడవ భహుమతి డి.వాసవీ,పదవ తరగతిలో మొదటి భహుమతి పి.ఎస్.సదన్,రెండవ భహుమతి వై.సహస్రా,మూడవ భహుమతి టి.బార్గవసాయిలు భహుమతులు అందుకున్నారు.ఈకార్యక్రమంనకు ముఖ్య అతిదిగా ఏపిజోన్‌కో చీఫ్ ఇంజనీరు డి.వి.ఎస్.ఎస్.ఎల్ కాంతారావు పాల్గోని గెలుపోందిన విద్యార్థులకు భహుమతి ప్రదానోత్సవం చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ యం.శ్రీనివాస్,ఈఈ ఎం.వి.సుధాకర్,సేక్యూర్యుటి ఇన్స్‌పేక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

## ప్రతిఒక్కరికి చూపే ప్రధానం



**నందవరం, నవంబరు 4, .ప్రభాతవార్తః** మనిషికి జ్ఞానేంద్రియాల్లో ప్రధానమైనవి కళ్లు ప్రతిమనిషికి జీవన ఉపాధికి చూపే ప్రధామని వైసీపీ మండల అధ్యక్షులు గ్రామ ఉప సర్పంచ్ జె శివారెడ్డి గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నందవరం సచివాలయం దగ్గర ఎమ్మిగనూరు వెంకటేశ్వర కంటి వైద్యశాల బృందం వైద్యాధికారి డా.నాగవంశీ కృష్ణ వైసీపీ అధ్యక్షులు అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ప్రారంభించారు. అనంతరం 150 మందికి పైగా ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి కంటిచూపులేని వారికి చూపు కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరంలో అపరేషన్ కోసం అవసరమైనవి గుర్తించి సిద్దిపేట ప్రభుత్వ కంటి దవాఖానాల్లో శస్త్రచికిత్సలు చేయిస్తున్నట్లు తెలిపారు, ఉచిత వైద్యశిబిరంలో గుర్తించిన రోగులకు ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, మీసాల సంపత్‌గౌడ్, గ్రామ ప్రజలు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలను పెంచండి...పర్యావరణాన్ని కాపాడండి



**ఉయ్యాలవాడ,నవంబర్4,ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉన్నటువంటి రైతుభరోసా కేంద్రంలో మొక్కలు నాటడం వాటిని ఎలా సంరక్షించుకోవాలని మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను హార్టికల్చర్ ఆఫీసర్ ధరణి రైతులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కువగా పండ్ల తోటలు,పూల మొక్కలను నాటాలని వాటి వల్ల ఎక్కువ దిగుబడి రైతులకు వస్తుందని ఆమె తెలిపారు.పండ్ల తోటలు,మొక్కలు నాటడం వల్ల వాటి నుంచి ఆక్సిజన్ వచ్చి సకాలంలో వర్షాలు పడతాయని కాబట్టి ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి బుడ్డా భాగ్యమ్మ,ఏపీవో రవిప్రకాష్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**బేతంచెర్ల,నవంబర్4,ప్రభాతవార్త:** పట్టణంలో పేరుగాంచిన శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో 2002-2003 పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించనున్నట్లు పూర్వవిద్యార్థులు శనివారం తెలిపారు.ఈ పూర్వ విద్యార్థుల కలయిక రెండు దశాబ్ధాల తరువాత జరుగుతుండడం ఆత్మీయ అనురాగాలకు వేదికగా నిలవనున్నదని సభ్యులు తెలిపారు.ఇందులో పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులను సత్కరించుకోవడం జరుగుతుందని 2002-03 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థులు ప్రతిఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

## కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై ఉద్యమించాలి



**ఆదోనిలీగల్,నవంబర్04, ప్రభాతవార్త;** విశాఖ స్టీల్ పరిశ్రమ ప్రయివేటీకరణను ఆపాలని, కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై ఉద్యమించాలని పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్‌బాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీను, పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి సోమశేఖర్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 మంది విద్యార్థి యువజనుల ప్రాణత్యాగాలతో ఏర్పాపు చేసుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలనుకోవడం దారుణమన్నారు. దీనికి వ్యతిరేకంగా వామపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు. నవంబర్ 8వ తేదీ నాటికి కార్మికులు చేస్తున్న నిరాహారదీక్షలు 1000 రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆరోజున విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యంత వెనకబడిన రాయలసీమ జిల్లాలు అభివృద్ధి కావాలంటే రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. దీని ద్వారా రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు దొరుకుతాయని, ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, పీడీఎస్ఓ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అశోక్, శివ, ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహకారదర్శి మల్లికార్జున, టీడీఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి సుభాష్, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాగంటి దేవస్థానంలో వేలంపాటలు



**బనగానపల్లె,నవంబర్4,ప్రభాతవార్త:** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు తలనీలాలు ప్రోగుచేసుకునేందుకు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి,ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం బహిరంగ వేలంపాట నిర్వహించారు.తలనీలాల ప్రోగుచేసుకునే హక్కును బనగానపల్లెకు చెందిన పి.హనుమంతు రూ.30వేలకు దక్కించుకున్నట్లు వారు తెలిపారు.13/11/2023 నుండి 12/11/2024 తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కును పాటదారుడు కలిగి ఉంటారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,అర్చకులు మహేష్‌శర్మ,సత్యమయ్య,లోక్‌నాథ్ శర్మ,దేవుడు,ఆలయ సిబ్బంది ప్రసాద్,రమేష్,ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషిచేస్తా



**పెద్దకడబూరు,నవంబర్ 4,ప్రభాతవార్త:**ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు గ్రామంలో ఏ కాలనీలో సమస ్యవచ్చినా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి అన్నారు.శనివారం గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు శివాలయానికి వెళ్ళే దారిలో కల్వర్టు కింద చెత్తాచెదారం పేరుకుపోయి నీరు ముందుకు వెళ్ళకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని పాత కల్వర్టును తొలగించి కొత్త కల్వర్టును నిర్మించడం జరుగుతుందన్నారు.దీంతో శివాలయానికి వెళ్ళే భక్తులు,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.అలాగే గ్రామంలో ప్రజలకు ఆవసరమయిన చోట సిసిరోడ్లు,డ్రైనేజీలు నిర్మించామని నూతన రోడ్ల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపినట ్లు తెలిపారు.తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.గ్రామం నుండి రైతులు తమ పొలాలకు వెళ్ళే రోడ్లకు గ్రావెల్ వేయించి మరమ్మత్తు చేపట్టడం జరిగిందన్నారు.గ్రామంలోపారిశుధ్య పనులపై దృష్టి సారించామన్నారు.ప్రజలు నిర్భయంగా సమస్యలు తెలపాలన్నారు.తద్వారా గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**ఎమ్మిగనూరు,నవంబర్ 4,ప్రభాతవార్త:** పట్టణంలోని వెంకటాపురంలో నివాసం ఉంటున్న రాములమ్మకు చెందిన గుడిసె గత మూడురోజుల క్రితం ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన పాఠకులకు తెలిసిందే.ఇందులో భాగంగా రాములమ్మను ఆదుకోవడానికి పట్టణానికి చెందిన శ్రీభక్త మార్కండేయ స్వామి సేవా సమితి అధ్యక్షులు పోతు శ్రీనివాసులు రూ.10,000 నగదు,25 కేజీల బియ్యం,నెలకు సరిపడే నిత్యవసర సరుకులను శనివారం రాములమ్మకు అందజేశారు.గత ఆరునెలల కాలంనుండి ఇలాంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు వారు తెలిపారు.భవిష్యత్‌లో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తామని వెల్లడించారు.



**డాక్యుమెంట్ పోయినవి**

నేను అనగా కేదార్‌నాథ్ చారి అను నేను పత్రికా ప్రకటన ద్వారా మనవి చేయడం ఏమనగా 29/10/2023 తేదీన ఆదోని సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో ఎస్‌కెడి కాలనీ నుండి మహాత్మాగాంధీనగర్ మోటార్ సైకిల్ పై వెళ్ళే దారిలో నాయొక్క డాక్యుమెంట్ పడిపోయింది.కావున ఈడాక్యుమెంట్ నెం.8365/2021, సర్వే నెం.362/A3 ఎవరికైనా దొరికినచో దయ చేసి నా అడ్రస్‌కు తెలియజేయ గలరు. అందచేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

కేదార్‌నాథ్ చారి, తండ్రి: కీ॥శే॥వీరన్నచారి
ఇ.నెం.21/6, మహాత్మాగాంధీనగర్,
ఆదోని టౌన్, కర్నూల్ జిల్లా.
సెల్: 8309732678

